నేటి నుంచి ప్రయోగాత్మకంగా...
టిటిడి భక్తులకు ముఖ ఆధారిత గుర్తింపు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుమల శ్రీవారి సర్వదర్శనం, లడ్డూప్రసాదం, గదుల కేటాయింపు, రీఫండ్ చెల్లింపు అంశాల్లో మరింత పారదర్శకత పెంచేందుకు వీలుగా బుధవారం నుంచి తిరుమలలో ఫేస్ రికగ్నిషన్ టెక్నాలజీని టీటీడీ ప్రయోగాత్మకంగా అమలు చేయనుంది. రెండవ వైకుంఠం క్యూ కాంప్లెక్స్ నుండి టోకెన్లు లేకుండా సర్వదర్శనానికి వెళ్ళే భక్తులకూ ఈ సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి లడ్డూలు జారీ చేస్తారు. ఈవిధానం వల్ల దళారుల బెడద అరికట్టడానికి మరింత అవకాశం లభిస్తుందని టిటిడి భావిస్తోంది.

ఎంఎల్‌సి ఎన్నికల నిర్వహణకు...
పకడ్బందీ ఏర్పాట్లు :కలెక్టర్

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్

ఎంఎల్‌సి ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్, నెల్లూరు – ప్రకాశం – చిత్తూరు పట్టభద్రుల, ఉపాధ్యాయుల నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం.హరినారాయణన్ ఆదేశించారు. మంగళవారం ఉదయం ఎన్నికల ఎఆర్‌ఒలైన డిఆర్‌ఒలు, ఆర్‌డిఒలతో ఎన్నికల నిర్వహణకు సంబంధించి వీడియో కాన్ఫరెన్స్ జాయింట్ కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్‌తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ మార్చి 13 న జరుగు ఎన్నికల నిర్వహణకు నిర్దిష్ట ప్రణాళికతో ఎన్నికల సంఘం ఆదేశాలను అనుసరించి ఎటువంటి తప్పులకు తావు లేకుండా పకడ్బందీగా ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి అవసరమైన సెక్టోరల్ అధికారులు, ప్రిసైడింగ్ అధికారులు, ఇతర ఎన్నికల సిబ్బంది కౌంటింగ్ సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలను పూర్తి చేయాలన్నారు. పోలింగ్ స్టేషన్ లలో అవసరమైన సదుపాయాలను కల్పించాలని, ఆర్ డి ఓ లు ప్రతి పోలింగ్ స్టేషన్ ను పరిశీలించాలని, పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన నెంబర్ ను పెయింట్ చేయించాలని, విద్యుత్ సౌకర్యం ప్రతి పోలింగ్ కేంద్రంలో ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. మార్చి 9 వ తేది నాటికి పోలింగ్ నిర్వహణకు అవసరమైన సామగ్రిని మొత్తం సిద్ధం చేయాలని, బ్యాలెట్ బాక్స్ ల నాణ్యతను ఖచ్చితంగా ఆర్డిఓ లు పరిశీలించాలన్నారు. స్ట్రాంగ్ రూంల వద్ద బందోబస్తు ఏర్పాట్లకు సంబంధించి పోలీస్ వారితో సమన్వయం చేసుకుని పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు చిత్తూరు సచివాలయం నుండి చిత్తూరు డి ఆర్ ఓ ఎన్. రాజశేఖర్ పాల్గొన్నారు. తిరుపతి, నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, అన్నమయ్య, డి ఆర్ ఓ లు, ఆర్ డి ఓ లు పాల్గొన్నారు.

పోలింగ్ ఏర్పాట్లు పూర్తి

ఎన్నికల అధికారులతో సమన్వయం చేసుకుని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ ఛాంబర్‌లో ఆయన మాట్లాడుతూ ఈనెల 16న నోటిఫికేషన్ విడుదలయ్యిందని, 27న నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ పూర్తయ్యిందని తెలిపారు. అభ్యర్థుల తుది జాబితాను విడుదల చేశామని, పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి 22, ఉపాధ్యాయ నియోజకవర్గానికి 8 మంది అభ్యర్థులు ఉన్నారని తెలిపారు. మార్చి 13న నిర్వహించే పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి 453 పోలింగ్ కేంద్రాల్లో దాదాపు 3 లక్షల 81వేల మంది ఓటర్లు, ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి 176 పోలింగ్ కేంద్రాల్లో దాదాపు 27వేల 600 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. బ్యాలెట్‌బాక్సులు, ఇతర సామగ్రిని సిద్ధం చేశామన్నారు. వెబ్‌కాస్టింగ్‌కు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.

సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక దృష్టి

నోడల్ అధికారులు అందరూ సమన్వయంతో పనిచేయాలని సమస్యాత్మక పోలింగ్‌కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలింగ్ సిబ్బందికి శిక్షణా తరగతులు రెండు దఫాలుగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. బ్యాలెట్ పేపర్లను భద్రపరచి బందోబస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ సిబ్బందికి మార్చి 1న పివికెఎన్ డిగ్రీ కాలేజీలో మొదటి విడత శిక్షణ ఉంటుందని, రెండో విడత 10వ తేదీన ఉంటుందని తెలిపారు. జడ్‌పిసిఇఒ ప్రభాకర్‌రెడ్డి, ట్రాన్స్‌పోర్టు మేనేజిమెంట్ నోడల్ అధికారి బసిరెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఎస్‌ఈ దేవానందం, డ్వామా పిడి గంగాభవాని ఐసిడిఎస్ పిడి నాగ శైలజ, డిపిఒ లక్ష్మి, మున్సిపల్ కమిషనరు అరుణ పాల్గొన్నారు.

8లోపు ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తి చేయాలి

ప్రకాశం– నెల్లూరు– చిత్తూరు జిల్లాలకు సంబంధించిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ, టీచర్ ఎమ్మెల్సీ స్థానాలకు సంబంధించి ఎన్నికలు జరగనున్నాయని, ఈ ఎన్నికల నిర్వహణలో తహశీల్దార్లు, ఎంపీడీఓలు, పోలీస్ అధికారుల పాత్ర చాలా ముఖ్యమైనదని ఎన్నికల రిటర్నింగ్ అధికారి యం.హరి నారాయణన్ తెలిపారు. మంగళవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంపీడీఓలు, తహశీల్దారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఎం ఎల్ సి ఎన్నికలకు సంబంధించి మార్చి 8వ తేదీ లోపల ఓటర్ స్లిప్పులను పంపిణీ చేయాలని, వాటితోపాటు ఓటు వేసే విధానానికి సంబంధించి అవగాహన కల్పించాలన్నారు. మూడు జిల్లాలకు సంబంధించిన ఎన్నిక కాబట్టి బ్యాలెట్ పత్రాల లెక్కింపుకు రోజు కు మూడు షిఫ్టుల వారీగా విధులు నిర్వర్తించేలా సిబ్బంది కేటాయింపు ఉంటుందన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లోడిఆర్‌ఓ ఎన్. రాజశేఖర్, జడ్పీ సిఈ ఓ ప్రభాకర్ రెడ్డి, ఆర్డీఓలు రేణుక, సజన, శివయ్య లతోపాటు మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

అప్పు చేస్తేనే ఇళ్లు పూర్తి

లబ్ధిదారుల సమస్యలు విన్న నారా లోకేష్
ఎం.కొంగరవారిపల్లిలో ఇళ్లస్థలాలు పరిశీలన

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

వైసిపి ప్రభుత్వం ఇచ్చిన ఇళ్లస్థలాల్లో ఇళ్లు నిర్మించుకునేందుకు కేంద్రం ఇచ్చే నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రెండు లక్షలివ్వాలని నారా లోకేష్ డిమాండ్ చేశారు. వైసిపి ప్రభుత్వం ఇచ్చిన ఇళ్లు పూర్తవ్వాలంటే అప్పుచేస్తేనే సాధ్యమని లబ్ధిదారులు వాపోయారు. చంద్రగిరి నియోజకవర్గం ఎం.కొంగరవారిపల్లిలో వైసిపి ప్రభుత్వం ఇచ్చిన ఇళ్లస్థలాలను టిడిపి యువనేత నారా లోకేష్ మంగళవారం పరిశీలించారు. మామండూరు విడిది కేంద్రం నుంచి బుధవారం యువగళం పాదయాత్ర ప్రారంభమయ్యింది. ఎం.కొంగరవారిపల్లిలో లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను విన్నారు. ఇళ్లస్థలాలు పొందిన వారిలో ఎక్కువమంది తమ గ్రామంతో సంబంధం లేనివాళ్లే ఉన్నారని, ఎక్కువమంది వైసిపి కార్యకర్తలు, నాయకులకే కేటాయించారని లబ్ధిదారులు తెలిపారు. తొలుత ఇళ్లు కట్టించి ఇస్తామని చెప్పిన ప్రభుత్వం, ఇపుడే లబ్ధిదారులే కట్టుకోవాలని చెబుతోందని, ఒక్క ఇల్లు కూడా ఇప్పటివరకూ పూర్తి కాలేదన్నారు. స్థలాలిచ్చిన ప్రాంతంలో కనీస మౌలిక సదుపాయాలు లేవని, ఇంటి నిర్మాణానికి అవసరమైన నీటిని ట్యాంకర్లతో కొనుక్కోవాల్సి వస్తుందన్నారు. ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం మూడు విడతలుగా ఇచ్చే 1.8 లక్షలు ఏ మూలకూ సరిపోవడం లేదన్నారు. ఇసుక, సిమెంట్, ఐరన్, కూలిరేట్లు అన్నీ పెరిగిపోయాయన్నారు. ఇప్పటి ధరల ప్రకారం ఇల్లు నిర్మించుకోవాలంటే కనీసం ఐదు లక్షల నుంచిఏడు లక్షలు అవసరం అవుతుందన్నారు. అప్పు చేయందే ఇల్లు పూర్తయ్యే పరిస్థితి లేదన్నారు. శానంబట్లలో ఎకరాకు కోటి రూపాయలు ఇచ్చారని, ఇక్కడి రైతులకు ఎకరాకు 23 లక్షలే ఇచ్చారన్నారు. నారా లోకేష్ స్పందిస్తూ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వమే ఫేక్ ప్రభుత్వమని, వేదికపై చెప్పే మాటలకు చేసే పనులకు పొంతనే ఉండదన్నారు. మాటలు కోటలు దాటుతాయి తప్ప పనులు గడప కూడా దాటవన్నారు. 30 లక్షల ఇళ్లు కడతామని చెప్పి మూడున్నరేళ్లలో ఆయన కట్టింది ఐదు ఇళ్లు మాత్రమేనన్నారు. ఆవాసయోగ్యం కాని ఇళ్లస్థలాలిచ్చి రాష్ట్రవ్యాపంగా ఏడు వేల కోట్లు దోచుకున్నారన్నారు. చదును పేరుతో వేల కోట్లు దండుకున్నారని విమర్శించారు. కేంద్రం ఇచ్చే లక్షా 80వేలు మినహా జగన్మోహన్‌రెడ్డి లబ్ధిదారులకు ఏమీ ఇవ్వడం లేదన్నారు. పునాదులకే లక్షన్నర ఖర్చవుతుందని, ఇల్లు ఎలా పూర్తి చేస్తారని ప్రశ్నించారు.టిడిపి హయాంలో కేంద్రం ఇచ్చిన డబ్బుతో పాటు రాష్ట్ర ప్రభుత్వం తరపున లక్ష రూపాయలు అదనపు సాయం అందించామన్నారు. జగన్మోహన్‌రెడ్డి నవరత్నాల పేరుతో ఇచ్చిన హామీలన్నీ నవమోసాలని తేలిపోయిందన్నారు. పేదల ఇళ్లకు ప్రస్తుత ధరల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం కనీసం రెండు లక్షల రూపాయలు అదనపు సాయం అందించాలన్నారు. ఇల్లు నిర్మించుకోలేని పేదలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వమే నాణ్యమైన ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. మామండూరు విడిది కేంద్రం వద్ద రజకులతోనూ ముఖాముఖి నిర్వహించారు. నడింపల్లి గ్రామస్తులతో మాటామంతీ అడిగి తెలుసుకున్నారు. కాశిపెంట్లలో భోజన విరామం ప్రకటించారు. కాశిపెంట్ల, కల్రోడ్‌పల్లి, పనబాకం గ్రామస్తులతో భేటీ అయ్యారు. గాదంకి టోల్‌గేటు వద్ద విడిది కేంద్రంలో బుధవారం రాత్రి బస చేయనున్నారు.

'రీసర్వే' వేగవంతం చేయండి : జేసీ

చిత్తూరు అర్బన్: రీ సర్వే ప్రక్రియను, స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియ ను వేగవంతం గా పూర్తి చేసేలా నిర్దిష్ట ప్రణాళికాతో పని చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు. మంగళవారం రాత్రి జిల్లా లోని ఆర్డీఓలు, తహసిల్దార్లు, సర్వే అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రెవెన్యూ అంశాల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడత రీ సర్వేలో పూర్తయిన భూ హక్కు పత్రాల పంపిణీ ప్రక్రియ ను పూర్తి చేయాలని, భూ రికార్డుల స్వచ్ఛీకరణ లో భాగంగా రీ సర్వే స్టోన్ ప్లాంటేషన్స్ త్వరితగతిన పూర్తి చేసేందుకు నిర్దిష్ట ప్రణాళికతో పని చేయాలన్నారు. వివాదాలు లేని భూ రికార్డుల రూప కల్పన నిమిత్తం రీ సర్వే కార్యక్రమంలో ఖచ్చితత్వంతో కూడిన రికార్డులు సిద్ధం చేయాలన్నారు. డిఆర్‌ఓ ఎన్. రాజశేఖర్, ఆర్డీవోలు రేణుక, శివయ్య, సజన సర్వే శాఖ చెందిన అధికారులు పాల్గొన్నారు.

తిరుమలలో 11 ప్రాంతాల్లో పాదరక్షల కౌంటర్లు : ఈవో

తిరుమల : శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులు సౌకర్యవంతంగా పాదరక్షలు భద్రపరుచుకునేందుకు వీలుగా ఏప్రిల్ రెండవ వారంలోపు 11 కౌంటర్లు సిద్ధం చేస్తామని టిటిడి ఈఓ ఏవి.ధర్మారెడ్డి తెలిపారు. తిరుమలలోని తమ కార్యాలయంలో మంగళవారం అధికారులతో ఈఓ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ చాలాకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఈ సమస్యకు పరిష్కారం చూపుతూ కౌంటర్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టామన్నారు. కౌంటర్లు తాత్కాలికంగా విజిఓ ఆధ్వర్యంలో పనిచేస్తాయని, ఇందుకు తగ్గ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులు సులువుగా గుర్తించేందుకు వీలుగా ఈ కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కౌంటర్ల వద్ద అవసరమైన ఎల్ఇడి లైటింగ్, బ్రాడ్ కాస్టింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. కౌంటర్లలో పాదరక్షలు భద్రపరుచుకునేందుకు వినియోగించే సంచులను కొనుగోలు చేయాలని మార్కెటింగ్ విభాగం అధికారులను కోరారు. భక్తులకు సేవలు అందించేందుకు తగినంత మంది శ్రీవారి సేవకులను అందుబాటులో ఉంచాలని పిఆర్వోను ఆదేశించారు.

నేటి బాలలే రేపటి శాస్త్రవేత్తలు

ప్రజాశక్తి -పలమనేరు/ చిత్తూరు అర్బన్

పలమనేరు మండలం లోని అన్ని పాఠశాలల్లో జాతీయ సైన్స్ దినోత్సవంను మంగళవారం పండుగ వాతావరణం లో ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారిని పి లీలరాణి మండలం లోని క్లస్టర్ పాఠశాలలు దొడ్డిపల్లి, పలమనేరు ఉర్దూ, పెంగరగుంట పాఠశాలల్లో జరిగిన సైన్స్ దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను అభినందించి ప్రోత్సాహకాలను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి ఒక శాస్త్రవేత్తగా ఎదగాలని, నేటి బాలలే రేపటి శాస్త్రవేత్తలని తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థులు సైన్స్ కి సంబంధించి ప్రాజెక్ట్ లను తయారుచేసి వారి వారి సి ఆర్ సి లలో ప్రదర్శన అనంతరం ఉన్నత ప్రతిభ కనబరిచిన వారికి మొదటి, ద్వితీయ,తతీయ స్థానాలలో బహుమతులు అందజేశారు..ఈ కార్యక్రమం లో దొడ్డిపల్లి, పెంగరగుంట , ఉర్దూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నేతాజీ, బాల సుందరం, శ్రీనివాసులు , సి ఆర్ సి జాయింట్ సెక్రటరీస్ అనురాధ , శ్రీహరి , మునఫ్ పాల్గొన్నారు

విజయంలో... స్థానిక సుందర రాజాపురంలోని విజయం సీబీఎస్సీ స్కూల్ నందు మంగళవారం ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల అధినేత డాక్టర్ తేజమూర్తి మాట్లాడుతూ నేటి ప్రపంచీకరణ యుగంలో సైన్స్ విద్యార్థులకు అపారమైన ఉపాధి విద్యా అవకాశాలు ఉన్నాయని, విద్యార్థులు వీటిని అందిపుచ్చుకోవాలని, తమ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ప్రకతిలోని సమతుల్యాన్ని పాటించాలన్నారు.

హార్వర్డ్ స్కూల్లో.. స్థానిక రామ్ నగర్ కాలనీలోని హార్వాడ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో మంగళవారం ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు వివిధ సైన్స్ ప్రయోగాల నమూనాలను ప్రదర్శించారు. కళాశాల ప్రిన్సిపాల్ భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సజనాత్మక శక్తిని పెంపొందించేందుకు సైన్స్ ప్రయోగాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. సైన్స్ పట్ల ఆసక్తిని పెంచుకొని విద్యార్థులు కొత్త ఆవిష్కరణలను రూపొందించేందుకు కషి చేయాలని పిలుపునిచ్చారు.

సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడొద్దు : ఎస్‌పి

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్

సైబర్ క్రైం నేరగాళ్ల ఉచ్చులో పడకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని ఎస్‌పి రిశాంత్‌రెడ్డి అన్నారు. నెలవారీ నేర సమీక్షలో భాగంగా పోలీసింగ్ స్కిల్స్, విజిబుల్ పోలీసింగ్ పెంచేలా పనిచేయాలని సూచించారు. ప్రజలతో సామరస్యంగా, సఖ్యతతో మెలగాలన్నారు. ఎర్రచందనం, నాటుసారా, ఇసుక అక్రమ రవాణా నేరస్తులపై ఉక్కుపాదం మోపాలనీ, పీడీయాక్ట్ ప్రయోగించాలని ఆదేశించారు. పెండింగ్ కేసుల విషయంలో ప్రత్యేక శ్రద్ధచూపాలన్నారు. మాదకద్రవ్యాలు సేవించడం వల్ల కలిగే దుష్ప్రభావాలు, చట్టపరమైన చర్యలపై అవగాహన కల్పించాలన్నారు. ఇతర క్రైమ్‌లతో పోలిస్తే సైబర్‌క్రైం నేరాలు ప్రతి ఏటా 14శాతం పెరుగుతున్నాయన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్.పి. అడ్మిన్ పి.జగదీష్, ఏ.ఆర్. అడిషనల్ ఎస్.పి. జి.నాగేశ్వర రావు, ఎస్.బి. డి.ఎస్.పి. శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.

బాలనేరస్తుల్లో మార్పు తీసుకురావాలి
జడ్జి కరుణాకుమార్

చిత్తూరు అర్బన్ : చిన్న పిల్లలు తెలిసో తెలియకో చేసిన నేరాలు క్షుణ్ణంగా పరిశీలించి వారిలో మార్పులు తీసుకురావాల్సిన బాధ్యత పోలీస్, చైల్డ్ వెల్ఫేర్ అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు సమన్వయం చేసుకొని పని చేయాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఐ. అరుణ్ కుమార్ పేర్కొన్నారు. జువెనైల్ జస్టిస్ బోర్డ్ సంక్షేమ అధికారి లక్ష్మీపతి, డి.ఎస్.పి తిప్పేస్వామిల తో కలిసి మంగళవారం సాయంత్రం స్థానిక జిల్లా కోర్టులోని న్యాయ సదన్ భవనము నందు బాలల న్యాయం (బాలల సంరక్షణ మరియు రక్షణ) చట్టం 2015 పై పోలీస్ అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, చైల్డ్ వెల్ఫేర్ అధికారుల కు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న పిల్లలు తెలిసో తెలియకో చేసిన నేరాలు క్షుణ్ణంగా పరిశీలించి వారిలో మార్పులు తీసుకురావాల్సి బాధ్యత ఉందన్నారు. నేరారోపణలు చేసిన పిల్లలను కొట్టడం, మీడియా ముందుకు తీసుకురాకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రొబేషన్ అధికారి కె.సుధాకర్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ వసంత, తిరుపతి చిల్డ్రన్ హోమ్ సూపరింటెండెంట్ పి.వి. రాం మనోహర్, న్యాయవాది వాసుమతి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సూపరింటెండెంట్ ఆర్.ఎస్.ప్రతిమ పాల్గొన్నారు.

అభ్యర్థి మీగడ వెంకటేశ్వర్‌రెడ్డి ప్రచారం

పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలి

యూనివర్సిటీల్లో ఎంఎల్‌సిల ప్రచారం

ప్రజాశక్తి - క్యాంపస్

తూర్పు రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయ పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులు బాబు రెడ్డి, మీగడ వెంకటేశ్వరరెడ్డి విజయం కోసం వెటర్నరీ యూనివర్సిటీ, అగ్రికల్చర్ కళాశాల, ఎస్వీయూ క్యాంపస్, ప్రైవేట్ విద్యా సంస్థలలో విస్తత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సిలు విఠపు బాలసుబ్రమణ్యం, షేక్ షాబ్జీ విస్తత ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ విధానాల వల్ల ఉద్యోగుల ఇబ్బందులను వివరించారు. గత మూడు పర్యాయాలు తూర్పు రాయలసీమ ప్రాంతం నుంచి పిడిఎఫ్ అభ్యర్థులను ఆదరించారని, అందుకు తగినట్లుగానే శాసనమండలిలో రెగ్యులర్, కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులపైన స్పందించి బాధ్యతాయుతంగా పనిచేశామన్నారు. నేడు విద్యారంగం పూర్తిగా సంక్షోభంలో నెట్టేయబడిందని, ఈ సంక్షోభాలను అధిగమించడానికి ప్రశ్నించే గొంతుకలు పిడిఎఫ్ అభ్యర్థులను బలపరచాలని అధ్యాపకులను, పట్టభద్రులను కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్. జయచంద్ర, కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కోశాధికారి నాగ వెంకటేష్, చిన్న బాబు, శేఖర్ బాబు పాల్గొన్నారు.

కోటలో.. ఉపాధ్యాయులు, ఉద్యోగుల జీతాలు సక్రమంగా చెల్లించకుండా ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తోందని, జాప్యానికి కారణాలేమిటో ప్రభుత్వం తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థి మీగడ వెంకటేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. కోట ప్రాంతంలో పట్టభద్రులను కలిసి ప్రచారం నిర్వహించారు. యుటిఎఫ్ నాయకులు జనార్ధన్, వేణుగోపాల్‌రెడ్డి, ఇంగిలాల మస్తానయ్య, రమణయ్య, హరనాథ్ పాల్గొన్నారు.

నాయుడుపేటలో.. : సచివాలయ ఉద్యోగులందర్కిఈ రెగ్యులర్ టైంస్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాయుడుపేటలో విలేకరులతో మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులకు ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా పరీక్షల పేరుతో రెండేళ్ల సర్వీసు పూర్తి చేసినా రెగ్యులర్ టైంస్కేల్ ఇవ్వకపోవడం దారుణమన్నారు. ప్రొబేషనరీ కాలంలో రెండు ఇంక్రిమెంట్లనూ ఇవ్వలేదన్నారు. సమస్యల పరిష్కారం కోసం తాను చిత్తశుద్ధితో పనిచేస్తానని చెప్పారు.

సమయపాలన తప్పక పాటించాలి

ప్రజాశక్తి-పాలసముద్రం: మండల పరిధిలోని గ్రామ సచివాలయ ఉద్యోగులు సమయపాలన తప్పక పాటించాలని ఎంపీడీవో ఎస్ విద్యావతి తెలిపారు. మంగళవారం నరసింహాపురం గ్రామ సచివాలయాన్ని ఆమె అకస్మాత్తుగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటిస్తూ, బాధ్యతగా పనిచేసి ప్రజల సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సచివాలయ వ్యవస్థ తీసుకొచ్చిందని తెలిపారు. చిన్న వయసులోనే ఇలాంటి పని బాధ్యత తీసుకున్న మీరు సచివాలయాలకు వచ్చే ప్రజలతో స్నేహభావంగా మెలిగి వారి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి ధరణి పాల్గొన్నారు.

జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-యాదమరి: జ్వరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని యాదమరి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బుడితి రెడ్డిపల్లిలో డెంగ్యూ పాజిటివ్ రావడంతో మంగళవారం గ్రామంలో స్ప్రేయింగ్ చేపట్టారు. ఈ సందర్భంగా సిహెచ్ఓ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పరిసరాలు శుభ్రంగా లేకుంటే దోమలు వ్యాప్తి చెంది డెంగ్యూ, మలే రియా, చికెన్ గునియా, మెదడు వ్యాపు తదితర ప్రాణాంతక వ్యాధుల బారిన పడతారని హెచ్చరించారు. పగటిపూట కుట్టే దోమవలనే డెంగ్యూ జ్వరం వస్తుందని ఈ దోమలు మంచినీటిలోనే వద్ధి చెందుతాయన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని అలా చేయడంతో మంచి నీటిలో పెరిగే దోమల లార్వాలను నశింప చేయవచ్చు అన్నారు. నివాస గహాల వద్ద నిరుపయోగంగా ఉన్న రుబ్బురోలు, కొబ్బరి చిప్పలు, పాత టైర్లు లాంటివి దూరంగా వేయాలన్నారు. సాయంత్రం వేళల్లో గహాల్లో కొద్ది సమయం వేపాకు పొగ వేయడం వలన కూడా దోమలను నశింపచేయవచ్చు అన్నారు. గ్రామంలో ఎక్కడా మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ పీరు సాహెబ్, ఏఎన్ఎం విమల, ఆశా కార్యకర్త శ్రీమతి ఉన్నారు

టిడిపి నేతకు పలువురి నివాళి

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: మండలంలోని నెల్లేపల్లి దళితవాడకు చెందిన టిడిపి నేత వెంకటేష్ (45) అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున మరణించాడు. ఈ సమాచారం తెలుసుకొని వెంకటేష్ మతదేహానికి నియోజకవర్గ టిడిపి కోఆర్డినేటర్ చిట్టిబాబునాయుడు, మాజీ ఎంపీటీసీ సుబ్రమణ్యం, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు శ్రీధర్ యాదవ్, పార్లమెంట్ ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి దేవసుందరం, నేతలు మాధవరెడ్డి, వెంకటేష్ యాదవ్, నాయుడు, రవి నాయుడు, స్టాబిల్ రాబర్ట్, గిరిబాబులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

డిగ్రీ ఫలితాల్లో సివిఆర్ఎం విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-వి.కోట: స్థానిక సివిఆర్ఎం డిగ్రీ కళాశాల విద్యార్థులు, ఎస్వీ యూని వర్సిటీ మంగళవారం విడు దల చేసిన 4వ సెమిస్టర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. బీఎస్సీ గ్రూప్‌లో లతాశ్రీ మొత్తం 10 పాయింట్లకు గాను 9.2 పాయింట్లు, సుప్రియ 9.06 పాయింట్లతో కళాశాల టాపర్లుగా నిలిచారు. బీకాంలో గిరీష్ 10 పాయింట్లకు గాను 8.54 పాయింట్లు సాధించారు. కళాశాలలో మరో ఆరుగురు గణితం, ఇద్దరు ఫిజిక్స్‌లో 10 కి 10 పాయింట్లు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, అందుకు కషిచేసిన కళాశాల బందాన్ని కరస్పాండెంట్ గోపిరెడ్డి, ప్రిన్సిపల్ యుగంధర్ రెడ్డి అభినందించారు.

లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి-శ్రీరంగరాజపురం: మంగుంట లక్ష్మీనరసింహస్వామి 8వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం మంగుంట గ్రామ ఆలయ అర్చకులు వెంకటాచలపతి బృందం ఉచ్చరించిన మంత్రోచ్చరణాలతో మారుమోగింది. ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభించి శుద్ధ పుణ్యవచనం, కలశారాధన, ధ్వజారోహణం, లలిత తోరణం నిర్వహించారు. అనంతరం ఆలయంలో హోమం నిర్వహించారు. స్వామివారిని సూర్యప్రభ వాహనంపై మంగుంట పురవీధుల్లో ఊరేగించారు. ఊరేగింపు కార్యక్రమానికి ఉభయ దారులుగా తాతిరెడ్డి వంశీయులు బ్రాహ్మణపల్లె వాస్తవ్యులు వ్యవహరించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. మధ్యాహ్నం హరి కథ కార్యక్రమాన్ని నిర్వహించారు. హరికథ కార్యక్రమానికి ఉభయ దారులుగా పిల్లిగుండ్లపల్లె మాజీ వాటర్‌షెడ్ ఛైర్మన్ గుణశేఖర్ నాయుడు వ్యవహరించాడు. భక్తులకు ఇబ్బందులు రాకుండా ధర్మకర్త తాతిరెడ్డి రమణ ప్రసాద్ రెడ్డి, ఆలయ నిర్వాహకులు చర్యలు తీసుకున్నారు.

మేము సైతం శాస్త్రవేత్తలం..!

ప్రయోగాల ప్రదర్శనకు పోటీపడ్డ విద్యార్థులు

ప్రజాశక్తి-నగరి: మేమూ శాస్త్రవేత్తలమే.. మాకూ పలు పరికరాలు రూపొందించడం తెలుసంటూ విద్యార్థినీ, విద్యార్థులు వివిధ అంశాలపై సొంతంగా పరికరాలను తయారు చేసి చూపరులను ఆకట్టుకున్నారు. నగరి మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన మోడ్రన్ సిటీ, జూపార్క్, అగ్ని పర్వత నమూనాలు, బ్యాటరీ కార్లు, చిత్రపటాలు అందరినీ అలరించాయి. ప్రతి పాఠశాలలోనూ తొలుత సీవీ రామన్ చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. పుదుపేట పాఠశాలల్లో విద్యార్థులు ఏర్పాటుచేసిన సైన్స్ ప్రదర్శనలో డీఈవో విజయేంద్రరావు, ఎంఈవో శ్రీదేవి పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: యువతలోని విజ్ఞానాన్ని వెలికి తీసేందుకే సైన్స్ డే నిర్వహిస్తున్నట్టు యంగ్ సైంటిస్ట్ జ్యోతి కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని మంగళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం ప్రధానోపాధ్యాయులు లలిత ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథిగా యంగ్ సైంటిస్ట్ జ్యోతి కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విజ్ఞాన రంగంలో రాణించాలన్నారు. పాఠశాల సైన్సు ఉపాధ్యాయులు పిళ్ళారప్ప, ప్రేమకష్ణ తదితరులు పాల్గొన్నారు.

పెద్దపంజాణి: విద్యార్థులు చిన్నతనం నుండే శాస్త్ర విజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలని మండల విద్యాధికారిని హేమలత అన్నారు. మంగళవారం జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవం సందర్భంగా పెద్దపంజాణి మండలంలోని 10 సీఆర్సీలలో విజ్ఞాన శాస్త్ర మేళా నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారిని హేమలత, నిడి గుంట సిఆర్సి ప్రధానోపాధ్యాయులు నౌషాద్ తదితరులు పాల్గొన్నారు.

పులిచెర్ల: విద్యార్థులు భావి భారత శాస్త్రవేత్తలు ఎదగాలని ఎంఇఓ సిద్ధరామయ్య, హెచ్ఎం పోకల తాతయ్య పిలుపునిచ్చారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జాతీయ సైన్సు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. 3 నుంచి 10వ తరగతల విద్యార్థులు తయారుచేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను ప్రదర్శించారు. సైన్స్ ప్రదర్శనను పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ మహమ్మద్ రఫీ ప్రారంభించారు. ఈ ఎగ్జిబిషన్‌లో క్లస్టర్‌లోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు రాజేంద్ర, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

కార్వేటినగరంలో..

యాదమరి: కాశి రాళ్ల, కె.గొల్లపల్లె ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి రుక్మిణమ్మ ముఖ్య అతిథిగా విచ్చేశారు. విద్యార్థులు తయారు చేసిన పరికరాలలో మార్లబండ ప్రాథమిక పాఠశాల మొదటి బహుమతి, ద్వితీయ బహుమతి గాంధీపురం, తృతీయ బహుమతి పెరుమాళ్ళపెంట పాఠశాలల విద్యార్థులు గెలుపొందినట్లు ప్రధానోపాధ్యాయులు రమేష్ బాబు అన్నారు. సైన్స్ టీచర్స్ భాస్కర్ రెడ్డి, వాణి పాల్గొన్నారు.

శ్రీరంగరాజపురం: సైన్స్ విజ్ఞానదాయకమని, సైన్స్ లేని ప్రపంచాన్ని ఊహించలేమని, విద్యార్థులలో ప్రతిభను వెలికితీయడానికి సైన్స్ డే ఉపయోగపడుతుందని కొత్తపల్లి మిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లలిత కుమారి అన్నారు. మంగళవారం కొత్తపల్లి మిట్ట, ఎస్ఆర్ పురం, పుల్లూరు, ఎన్ఆర్ పురం, ఆరిమాకులపల్లి, చిలమాకులపల్లి సిఆర్సిల వారిగా మండలంలో సైన్స్ డేని ఘనంగా నిర్వహించారు. కొత్తపల్లి మిట్ట సిఆర్సి కేంద్రంలో 25 పాఠశాలల విద్యార్థులు మేళాలో పాల్గొన్నారు. విద్యార్థులు వేసిన రంగవల్లులు ఉపాధ్యాయులను, విద్యార్థుల తల్లిదండ్రులను, గ్రామస్తులను ఆకట్టుకున్నాయి.

సోమల: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సైన్స్ దినోత్సవ ఆవశ్యకతను గురించి కళాశాల ప్రిన్సిపల్ గంగాధర నాయుడు వివరించారు. దేశ పురోభివద్ధికి సైన్స్ ఎంతో దోహదపడుతుందన్నారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ జయరాం, అధ్యాపక బందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని సోమల, నంజంపేట, పెద్ద ఉప్పరపల్లి, కందూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు నమూనాలను సొంతంగా తయారు చేసుకు వచ్చి ప్రదర్శన చేశారు.

కార్వేటినగరం: భావి భారత పౌరులైన విద్యార్థుల్లో శాస్త్రీయ వైఖరిని పెంపొందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని జిల్లా విద్యాశిక్షణా సంస్థ (డైట్) ప్రిన్సిపాల్ శ్రీరాం పురుషోత్తం అన్నారు. జాతీయ సైన్స్ డేను పురస్కరించుకుని మంగళవారం డైట్‌లో ఛాత్రోపాధ్యాయులు ఏర్పాటు చేసిన సైన్సు ప్రదర్శనలను ప్రిన్సిపల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ సైన్స్‌లో భారతదేశం ముందడుగు వేయాలనే ప్రభుత్వ నినాదాన్ని అధ్యాపకులు విద్యార్థుల్లో పెంపొందించాలని పిలుపునిచ్చారు. అదే విధంగా ఆర్కేఎస్సార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, టీకేఎం పేట ఉన్నత పాఠశాల, కత్తెరపల్లి, పాధిరుకుప్పం ఉన్నత పాఠశాలల్లోని సైన్స్ ప్రదర్శనను మండల విద్యాశాఖ అధికారి, ఆయా పాఠశాల హెచ్ఎంలు వసుమతీదేవి, హేమారెడ్డి, నాధమునిరెడ్డి, లలితకుమారి ప్రారంభించారు.

వెదురుకుప్పం: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు వెంకటరమణారెడ్డి జాతీయ సైన్స్ డే మేళాను ప్రారంభించారు. మంగళవారం సిఆర్‌సి స్థాయిలో జరిగిన సైన్స్ ఎగ్జిబిషన్లో వివిధ పాఠశాలల నుండి తమ పిల్లలను తీసుకువచ్చి గైడ్ టీచర్స్ ప్రదర్శనలు ఇప్పించారు. ఈ ప్రదర్శనలో భాగంగా క్విజ్, వ్యాసరచన, సైన్స్, బొమ్మల ముగ్గుల పోటీలు, వర్కింగ్ మోడల్స్‌పై పోటీలు నిర్వహించారు. సర్ సివి రామన్ జీవిత విశేషాలను, ఆయనకు వచ్చిన నోబెల్, భారతరత్న అవార్డుల గురించి పాఠశాల సైన్సు ఉపాధ్యాయిని శ్రీమతి జ్యోత్స్న పిల్లలకు వివరించారు. కల్పన, సుభాష్, లోకనాథం, సరస్వతి, ధనంజయులు తదితరులు పాల్గొన్నారు.

గుడిపల్లి: మండల పరిధిలోని ఒ.యన్.కొత్తూరు గ్రామ పంచాయతీ, తల్లిఅగ్రహారం జడ్పీ పాఠశాలలో సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక సర్పంచ్ దేవప్ప నాయుడు మాట్లాడుతూ సైన్స్ డే ప్రత్యేకతను విద్యార్థులకు వివరించారు. సైన్స్ డే సందర్భంగా పిల్లలు ఏర్పాటు చేసిన వివిధ రకాల సైన్స్ ప్రదర్శనలను తిలకించారు. అనంతరం ఆ ప్రదర్శనల్లో మెరుగైన వాటికి మొదటి, రెండవ, మూడవ బహుమతులు అందించారు. హైస్కూల్ హెచ్ఎం, అధ్యాపక బృందం, వైసీపీ వైస్ ఎంపీపీ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

దళితులకు న్యాయం అంటే ఇదేనా?

మాల మహానాడు రాష్ట్ర నేత ఎన్ ఆర్ అశోక్

ప్రజాశక్తి-పుంగనూరు: ఓ దళిత బిడ్డ ఆత్మహత్య చేసుకుని మృతి చెందితే దీనిపై సమగ్ర దర్యాప్తు చేసి దోషులపై చర్య తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేస్తే ఇప్పటివరకు స్పందించలేదని మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ ఆర్ అశోక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసుల తీరును నిరశిస్తూ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట దళిత సంఘాలు ధర్నా నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి మంగళవారం వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది నవంబర్ 21వ తేదీన మంగళం కాలనీలో నివాసముంటున్న దళిత వర్గానికి చెందిన గంగులప్ప కుమారుడు శ్రీనాథ్ 26న కనపడకపోవడం జరిగిందని. డిసెంబర్ 4వ తేదీన జిఆర్ఎస్ ఫంక్షన్ హాలు వెనుక మృతి చెందినట్లు పోలీసులు మాకు సమాచారం ఇచ్చారు. దీనిపై మా బిడ్డ అనుమానాస్పదంగా మతి చెందారని పోలీసులకు దళిత సంఘాల ఆధ్వర్యంలో, మతుడి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అప్పటినుండి పోలీసులు ఈ కేసును ఏ మాత్రం పట్టించుకోకుండా దళిత బిడ్డ కేసుపై నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. మతుడు శ్రీనాథ్ స్వతహాగా మేస్త్రి పని చేసి జీవనం సాగిస్తారని అదే కాలనీకి చెందిన ఉన్నత వర్గ మేస్త్రీతో పరిచయం ఉండేది. తరచూ వారి ఇంటికి వెళ్లి వస్తూ ఉన్నత వర్గానికి చెందిన మేస్త్రీ కుమార్తెతో పరిచయం కావడం ప్రేమగా మారడంతో యువతి తల్లిదండ్రులు శ్రీనాథ్ కు ఇచ్చి వివాహం చేస్తామని నమ్మ బలికారు. యువతి తల్లి వద్ద శ్రీనాథ్ దగ్గర ఉన్న దాదాపు 5 చీటీల నగదు లాక్కోవడం జరిగిందని తెలిపారు. అలాగే తాళిబొట్టు తీసుకుని రా నీకు ఇచ్చి పెళ్లి చేయడం జరుగుతుందని చెప్పారు. తాళిబొట్టు తీసుకుని యువతి ఇంటి వద్దకు వెళ్లడం జరిగిందని కానీ యువతి తల్లి పెళ్లి కి ససేమిరా అన్నది. శ్రీనాథు అన్ని విధాల వంచన చేసి మోసం చేయడం జరిగిందని వేరే వాళ్లకు ఇచ్చి పెళ్లి చేయడానికి ఉన్నత వర్గం ప్రయత్నం చేశారు.నాకు మోసం చేశారని శ్రీనాథ్ నిలదీయడంతో యువతి పెళ్లికి అడ్డుగా ఉన్నాడని యువతి తల్లిదండ్రులే హత్య చేయడం జరిగిందన్నారు. పోలీసులు కేసు ఈ కోణంలో దర్యాప్తు చేయాలని ఫిర్యాదు చేసిన ఏమాత్రం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు.దళిత బిడ్డకు ఎవరు మద్దతు లేరని ఉన్నత వర్గానికి పోలీసులు లాలూచీపడి దళితులు కేసును నీరు కారుస్తున్నారు ఆరోపించారు.శ్రీనాథ్ కుటుంబానికి ఎల్లవేళలా దళిత సంఘాలు అండగా ఉంటాయని న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తూనే ఉంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు నరసింహులు, రాజన్న , ఈశ్వర , చెన్నా రాయుడు, శ్రీనివాసులు , హరి తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాకు పునరుద్ధరణ

ప్రజాశక్తి-సోమల: కందూరు గ్రామ పరిధిలోని మిట్టపల్లి, ఉలవల వారి పల్లి గ్రామాలలో త్రాగునీటి సరఫరా పైప్‌లైన్లు పగిలిపోయి, నీటి సరఫరాకు ఇబ్బందిగా ఉండడంతో, సమస్య గుర్తించిన సర్పంచి భాష మసూద్ పంచాయతీ సిబ్బందితో కలిసి పైపులైను మరమ్మతు చేసి గేట్ వాల్వు బిగించి నీటి సరఫరాను పునరుద్ధరించారు. సమస్య పరిష్కారం కావడంతో ఆ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మెకానిక్ భాష, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం నిల్వల్లో తేడా ఉండరాదు

ప్రజాశక్తి-రొంపిచెర్ల: ప్రభుత్వ మద్యం దుకాణాల్లో మద్యంస్టాకు, అమ్మకాలు, నిల్వల్లో ఎలాంటి తేడా ఉండరాదని చిత్తూరు మద్యం డిపో సబ్ ఇన్‌స్పెక్టర్ రామకష్ణ శాస్త్రి సిబ్బందిని హెచ్చరించారు. మంగళవారం ఆయన పీలేరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఉన్న రొంపిచెర్ల గ్రామంలోని వివిధ ప్రభుత్వ మద్యం దుకాణాలను చిత్తూరు జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ దయాసాగర్, డిపో ఇన్‌స్పెక్టర్ లక్ష్మణరావు ఆదేశాల మేరకు ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మద్యం దుకాణాలలో పనిచేస్తున్న సిబ్బంది స్టాకును తీసుకునేటప్పుడు, మద్యం విక్ర యించేటప్పుడు గానీ చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఏదైనా తేడా వస్తే వారే బాధ్యులు కాగలరన్నారు. మద్యం అమ్మకాలపై డెకాయ్ ఆపరేషన్ నిర్వహించగా ఎక్కడా అధిక ధరలకు అమ్మడం లేదని చెప్పారు. ఆయా షాపుల్లోని స్టాకును సిబ్బంది సహాయంతో రికార్డుల ప్రకారం సరి చూసుకున్నారు. తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ నాగరాజు, కానిస్టేబుల్ లోకనా థం, సూపర్ వైజర్లు నూరేష, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఆధార్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-పాలసముద్రం: ఆధార్ కార్డు అప్డేట్, మార్పులు, చేర్పులకు ప్రజలు పడుతున్న ఇబ్బందులను తగ్గించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మొబైల్ ఆధార్ క్యాంపు తీసుకొచ్చిందని మండల విస్తరణ అధికారి రమేష్ తెలిపారు. మంగళవారం కష్ణ జమ్మాపురం గ్రామ సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి శంకర్ సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మొబైల్ ఆధార్ క్యాంపు కార్యక్రమాన్ని నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి శంకర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మొబైల్ ఆధార్ కార్డ్ క్యాంపును ఏర్పాటు చేసిందన్నారు. గతంలో ఆధార్ కార్డు అప్డేట్ మార్పులు, చేర్పుల కోసం బ్యాంకు, పోస్టాఫీస్, అనుమతి ఉన్న కేంద్రాలకు వెళ్లి గంటల కొద్ది వేచి ఉండాల్సి వచ్చేది. ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేకుండా చేసేందుకు ప్రభుత్వం మొబైల్ ఆధార్ కార్డ్ క్యాంపు సెంటర్ తీసుకొచ్చిందని తెలిపారు. ప్రజలు ఈ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్ శివ, గ్రామ సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సావిత్రి ఎడ్యుకేటర్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి ఆదేశానుసారం స్టాఫ్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా సిహెచ్ఓ అనురాధ, సూపర్‌వైజర్ గోపి సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ ఆన్‌లైన్ రిపోర్ట్స్ సకా లంలో ఇవ్వాలన్నారు. టిబి లెప్రసీ కేసులు ఫాలోఅప్ చేసి రిజిష్టర్లు పెండింగ్ లేకుండా చూడాలని తెలిపారు. సావిత్రి హెల్త్ ఎడ్యుకేటర్ మాట్లాడుతూ రానున్న వేసవి కాలాన్ని దష్టిలో ఉంచుకుని మండల ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ వీలైనంత వరకు ఎండలో ప్రయాణించకుండా ఉదయం ఏడు నుంచి పది గంటల్లోపు మీ పనులు పూర్తి చేసుకొనేలా చూడాలన్నారు. వీలైనంతవరకు ఎండలో తిరగకుండా ఉండి మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి-కార్వేటినగరం: ప్రకృతి వ్యవసాయంతో ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని ప్రకృతి వ్యవసాయ అధికారి ప్రతాప్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఎం.ఎం విలాశం పంచాయతీ ఎస్ఆర్ కండ్రిగలో రైతులకు వ్యవసాయ శాఖ ఏపీపీఎన్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన నిర్వహించి, అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిక్షణా సమావేశంలో ప్రకృతి వ్యవసాయ అధికారి మాట్లాడుతూ అతి తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు సాధించడానికి ప్రకృతి వ్యవసాయం ఎంతో దోహద పడుతుందన్నారు. పంట సాగు అనంతరం ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించడం ద్వారా ప్రజలు ఆరోగ్యకరంగా ఉంటారని సూచించారు. అలాగే 30 రకాలైన విత్తనాలతో ప్రకృతి వ్యవసాయం చేయడంతో కలిగే లాభాలను వివరించారు. అనంతరం ఎస్ఆర్ కండ్రిగ ప్రాథమికోన్నత పాఠశాల హెచ్ఎం బంగారమ్మ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రకృతి వ్యవసాయం, పెరటి తోటలపై అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమంలో నేర్చుకున్న అంశాన్ని విద్యార్థులు తల్లిదండ్రులకు వివరించి పాటించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసీఎ సురేష్, ఐఆర్పీ మురళీ, ఏఈవో హేమాద్రి, రైతులు పాల్గొన్నారు.

మహిళా రైతు పోలీసులకు ఫిర్యాదు

ప్రజాశక్తి-సోమల: మండలంలోని వల్లిగట్ల పంచాయతీ కొత్తూరు గ్రామానికి చెందిన మునిలక్ష్మీ గడ్డివామి, పివిసి పైపులు, డ్రిప్ పరిక రాలు అదే గ్రామానికి చెందిన వెంకటరమణ అనే వ్యక్తి నిప్పు పెట్టి కాల్చివేశాడని ఆమె పోలీసులకు మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ ఘటనలో తనకు రూ.75 వేల నష్టం వాటిల్లిందని తెలిపారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

IN THE COURT OF THE IX ADDITIONAL DISTRICT JUDGE, CHITTOOR
E.P. No. 140 of 2022
M.Arb.O.P.No. 91/ 2021

Between:
M/s. Manappuram Finance Ltd.rep. by its Manager and authorized Signatory by name Talari Nagarjuna ,Having its Registered and Corporate Office at IV/470A (Old) W638A (New),Manappuram House, Valapad, Thrissur District, Kerala – 680567,India
. . . **Decree Holder**
And:
Umapathy.A and others . . .Judgment Debtors
PUBLICATION NOTICE TO THE 1st & 2ND J.Dr.
To
J.Dr.-1.Umapathy.A, S/o M.Arumugam,
J.Dr.-2.Ashok Kumar.S, S/o Srinivasan,
Both are residing at Door No.5, Chukkavaripalle, Chittoor Rual Mandal & District-517132.
Sir,Please take notice that the above Execution petition filed by the Decree-holder have made an application to this court for execution of decree in the above matter by arrest and imprisonment of your person, you are hereby required to appear before this Court on 09-03-2023 to show cause why you should not be committed to the civil prison in execution of the said decree. Please attend before the above said court on **09-03-2023 at 10.30 a.m**. and file your objections if any on the said date either in person or through an Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Court)
Sd/-M.SURESH SINGH
Advocate,Chittoor

IN THE COURT OF THE IInd ADDL. JUNIOR CIVIL JUDGE OF CHITTOOR
O.S.NO.1040 OF 2021
Between
R.Permalla Naidu ...Plaintiff
And
T.Venkataswamy and others ...Defendant
SUIT SUMMONS TO DEFENDANTS NO.5 AND 7
To
1.T.Ganapathi, S/o T.Saiddaiah, aged about 50 years **(D5)**
2.T.Hari, S/o T.Durgaiah, aged about 28 years **(D7)**
Both are residing at Kaminayanipalli H/Wada Village,Y.S.Gate Post, Irala Mandal, Chittoor District
Sir, Please take notice that the above named plaintiff filed the above suit for damages and the above suit is posted to **23/03/2023** for your appearance before the said court. Please be present either in person or through an advocate on the said date at about **10-30 A.M** and to raise your objections if any, failing which the matter will be decided as exparte in your absence.
Sd/-V.SOMASEKHAR REDDY
Counsel for Plaintiff
Place : Chittoor, Date: 28-02-2023

చోరీ కేసులో నిందితుడి అరెస్టు

ప్రజాశక్తి-రొంపిచెర్ల: మండలంలోని మూడు ఇళ్లలో చోరీలకు పాల్పడిన కేసులలో నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై శ్రీనివాస్ మంగళవారం తెలిపారు. ఎస్సై కథనం మేరకు వివరాలు ఇలా... ఈనెల 21వ తేదీ రొంపిచెర్ల గ్రామపంచాయతీ పాలెం వీధికి చెందిన రెడ్డప్ప, అనసూయమ్మ ఇళ్లలో చోరీలు జరిగాయి. అలాగే గత సంవత్సరంలో రొంపిచెర్ల క్రాస్‌లోని ఆర్మీ జవాన్ ఇంట్లో కూడా చోరీ జరిగింది. ఈ మూడు కేసుల్లో నిందితుడు వాయల్పాడుకు చెందిన సాతుపాటి రమణ(45)ను రొంపిచెర్ల క్రాస్‌లో సోమవారం అరెస్ట్ చేశామని తెలిపారు. నిందితుడి వద్ద బంగారు, వెండి నగలు, నగదును స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. నిందితుడిని పీలేరు కోర్టులో హాజరు పరచగా జడ్జి 14 రోజులు రిమాండుకు ఆదేశించారని ఎస్ఐ తెలిపారు.

ఏనుగుల స్వైర విహారం

ప్రజాశక్తి-పలమనేరు: రూరల్ మండలం కొలమాసనపల్లి పంచాయతీలోని దిగువ మారుమురు గ్రామ సమీపంలోని వ్యవసాయ పొలాల్లో మంగళవారం అర్ధరాత్రి ఏనుగుల గుంపు స్వైర విహారం చేశాయి. సుమారు 25 ఏనుగుల గుంపు 10 ఎకరాల మేర పంటను నష్టపరిచినట్లు బాధిత రైతులు తెలిపారు. వేణుగోపాల్ రెడ్డికి చెందిన అరటి తోటను ఏనుగులు పూర్తిగా ధ్వంసం చేశాయి. బాధిత రైతులు ఫారెస్ట్ గార్డ్‌కి ఎన్నిసార్లు ఫోన్ చేసినా స్పందించలేదని వాపోయారు. పంట చేతికందే సమయంలో ఏనుగుల దాడిలో నష్టపోయిన వేణుగోపాల్ రెడ్డి ఏమి చేయాలో తెలియని పరిస్థితిలో ఉన్నామని తెలిపారు. ఇకనైనా పంటల్లోకి ఏనుగులు ప్రవేశించకుండా కట్టడి చేసి జరిగిన పంట నష్టానికి ప్రభుత్వం నుండి ఎక్స్‌గ్రేషియో ప్రకటించాలని రైతులు కోరుతున్నారు.

విద్యార్థిని అదృశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి-చౌడేపల్లె: ఇంజినీరింగ్ చదువుతున్న ఓ విద్యార్థిని అదృశ్య మైన సంఘటన పుంగనూరు నియో జకవర్గం, చౌడేపల్లి మండలంలో చోటుచేసుకుంది. ఎస్.ఐ.రవికుమార్ కథనం మేరకు వివరాలు... మండ లంలోని దిగువ పల్లి పంచాయతీ, భవానీనగర్‌లో నివాసముంటున్న తిమ్మినేని వెంకటరమణ కుమార్తె తిమ్మినేని స్వరూప పీలేరు పట్టణంలోని ఎంజేఆర్ కళాశాలలో ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం చదువుతోంది. ఈ నేపథ్యంలో ఈనెల 25వ తేదీ కళాశాలకు వెళ్లిన స్వరూప సాయంత్రమైనా ఇంటికి రాకపోవడంతో విద్యార్థిని తల్లిదండ్రులు స్నేహితులు, బంధువుల ఇళ్లలో వెతికారు. ఆ విద్యార్థిని ఆచూకీ లభించకపోవడంతో తండ్రి వెంకటరమణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్.ఐ వెల్లడించారు. సదరు విద్యార్థిని ఆచూకీ తెలిస్తే పోలీస్ స్టేషనుకు సమాచారం ఇవ్వాలని ఎస్.ఐ తెలిపారు.

ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-సోమల: సదుం మండలంలోని మహాత్మా జ్యోతీరావు పూలే గురుకుల పాఠశాలలో 2023–24వ సంవత్సరానికి 5వ తరగతిలో ప్రవేశానికి విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవచ్చని కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ 5వ తరగతిలో ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. మార్చి 5 నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు. ఈబీసీ, బీసీ విద్యార్థులు 11 సంవత్సరాల వయస్సు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 13 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలన్నారు. పరీక్ష ఓఎంఆర్ పద్ధతిలో 50 మార్కులకు ఉంటుందని తెలిపారు. తెలుగు మరియు ఆంగ్ల మాధ్యమంలో పరీక్ష రాయాల్సి ఉంటుందన్నారు. పై అర్హత కలిగిన వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు తెలిపారు. మరిన్ని వివరాలకు గురుకుల పాఠశాల కార్యాలయ ఫోన్ నెంబర్ 9059494307 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు.

మూఢనమ్మకాలను నమ్మకండి

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: మూఢనమ్మకాలను పారదోలేందుకే జన విజ్ఞాన వేదిక అని జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు అరుణ శివప్రసాద్ అన్నారు. మంగళవారం మండలంలోని మంగళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక 35వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు హెచ్ అరుణ శివప్రసాద్ వండర్ మ్యాజిక్ షోను నిర్వహించారు. ఇసుకలో నీటి ద్వారా మంటలను వెలిగించడం, శూలాన్ని నాలుకపై గుచ్చుకోవడం, కర్పూరంను చేతిలో వెలిగించడం, మొదలైన అంశాలపై మ్యాజిక్ షో నిర్వహించి మూఢనమ్మకాలపై జరుగుతున్న అన్యాయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు.

సూర్యప్రభపై ప్రసన్న వెంకన్న విహారం

ప్రజాశక్తి-సోమల: ఆవుల పల్లె గ్రామంలో వెలిసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామివారి ఉత్సవ విగ్రహాలను సూర్యప్రభ వాహనంపై గ్రామంలో ఊరేగించారు. వార్షిక బ్రహ్మోత్సవాల ప్రారంభోత్సవంలో స్వామివారి ధ్వజస్తంభానికి ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహించి అంకురార్పణ చేశారు.